క్లుప్తంగా

18న మల్లయ్యకొండపై మహా కుంబాభిషేకం

తంబళ్లపల్లె : మండల కేంద్రానికి సమీపంలోని మల్లయ్యకొండపై వెలసిన శ్రీ భ్రమరాంబికా సమేత శ్రీ మల్లికార్జునస్వామి ఆలయంలో ఈనెల 18 సోమవారం మహా కుంబాభిషేకం నిర్వహించనున్నట్లు ఈఓ మునిరాజ, కొండ కిట్ట తెలిపారు. పూజారులు కుమారస్వామి, ఈశ్వరప్పలు సంప్రదాయబద్ధంగా వరుణయాగం, దీపారాధన కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. కార్యక్రమం ప్రతి ఏడాది నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. భక్తులకు దేవస్థానం ఆధ్వర్యంలో అన్నసంతర్పణ ఉంటుందన్నారు.

నవోదయ దరఖాస్తులకు గడువు పొడిగింపు

మదనపల్లె సిటీ : మండలంలోని వలసపల్లె పీయంశ్రీ జవహర్ నవోదయ విద్యాలయంలో 2026–27 విద్యాసంవత్సరంలో ఆరో తరగతి ప్రవేశానికి సంబంధించి ఆన్‌లైన్ దరఖాస్తుల గడువు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ గీత తెలిపారు. బుధవారం నవోదయ విద్యాలయం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో...ఆరో తరగతిలో ప్రవేశాలకు సంబంధించి ఆన్‌లైన్ దరఖాస్తులు సమర్పించేందుకు ఆగస్టు 27 వరకు గడువు పొడిగించడం జరిగిందన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో నవోదయ అధికారిక వెబ్‌సైట్ లింక్‌ను సందర్శించి ఉచితంగా దరఖాస్తు చేయవచ్చన్నారు.

మాజీ ఎంపీపీ మృతి


మేష రామకృష్ణ (ఫైల్)

నిమ్మనపల్లె: మాజీ మండల పరిషత్ అధ్యక్షులు, తవళం శ్రీ నేల్లమల్లేశ్వర స్వామి దేవస్థానం కమిటీ మాజీ చైర్మన్ మేష రామకృష్ణ (70) అనారోగ్యంతో తిరుపతి స్విమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి బుధవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బుధవారం మధ్యాహ్నం ఐసీయూ విభాగంలో చికిత్సలు పొందుతుండగా, గుండెపోటుకు గురి కావడంతో మృతి చెందారన్నారు. కాగా ఆయన 1994–99 మధ్య ఐదు సంవత్సరాల పాటు మండల ఎంపీపీగా పనిచేశారు. సుమారు 10 సంవత్సరాలకు పైగా తవళం శ్రీ నేలమల్లేశ్వర స్వామి ఆలయం కమిటీ చైర్మన్‌గా సేవలందించారు. ఆయన అంత్యక్రియలు స్వగ్రామమైన తవళంలో గురువారం నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

స్పెషల్ ఆఫీసర్ అమరనాథరెడ్డి


మాట్లాడుతున్న స్పెషల్ ఆఫీసర్ అమరనాథరెడ్డి

తంబళ్లపల్లె : గ్రామ సచివాలయ ఉద్యోగులు విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని స్పెషల్ ఆఫీసర్ అమరనాథరెడ్డి హెచ్చరించారు. బుధవారం గోపిదిన్నె గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఉద్యోగులతో సమీక్ష నిర్వహించారు. ఉద్యోగుల హాజరు, పనితీరు తదితర అంశాలపై ఆరా తీశారు. అనంతరం గోపిదిన్నె హౌసింగ్ లేఅవుట్‌ను పరిశీలించారు. అసంపూర్తిగా ఉన్న ఇంటి నిర్మాణాలను త్వరగా పూర్తిచేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ప్రభుత్వం అదనంగా బీసీ, ఎస్సీలకు రూ.50వేలు, ఎస్టీలకు రూ.75వేలు మంజూరు చేసిన మొత్తాన్ని సద్వినియోగం చేసుకుని ఇంటి నిర్మాణాలు పూర్తిచేసుకోవాలన్నారు. ఆయన వెంట ఎంపీడీఓ థామస్, హౌసింగ్ ఏఈ సుజాత, ఇంజినీరింగ్ అసిస్టెంట్ హిమబిందు తదితరులు ఉన్నారు.

టైమ్‌పాస్ రాజకీయాలు మానుకోవాలి

గుర్రంకొండ: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ టైమ్‌పాస్ రాజకీయాలు మానుకోవాలని మండల బీజేపీ అధ్యక్షులు రామాంజులు విమర్శించారు. బుధవారం గుర్రంకొండలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిజాయితీగా పనిచేస్తున్నప్పటికీ రాహుల్ గాంధీ అనవసరంగా విమర్శించడం దారుణమన్నారు. దేశవ్యాప్త ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగితే తెలంగాణ, తమిళనాడు, హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో కాంగ్రెస్‌పార్టీ ఎలా గెలిచి ప్రభుత్వాలను ఏర్పాటు చేసిందని ప్రశ్నించారు. దేశంలో ఎవరైనా ప్రజాతీర్పును గౌరవించాల్సిందేనని అన్నారు. సమావేశంలో బీజేపీ జిల్లా కార్యవర్గసభ్యులు చింతిర్ల శ్రీనివాసులు, గోపాల్‌రెడ్డి, భరత్ పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై మంత్రికి ఫిర్యాదు

మదనపల్లె: స్థానిక ఇండస్ట్రియల్ ఏరియాలో అక్రమ నిర్మాణాలు, బీటీ కళాశాలలో అర్హత లేని అధ్యాపకులపై వ్యవహారంపై బుధవారం బహుజన యువసేన అధ్యక్షుడు పునీత్ మంత్రి నారా లోకేష్ విన్నవించారు. విజయవాడలో మంత్రిని కలిసి అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. అర్హత లేని అధ్యాపకులను నియమించడంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని మంత్రి దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించి చర్యలకు అధికారులను ఆదేశించారని పునీత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిలానీ, శ్రీనాథ్, జీవీ రమణ పాల్గొన్నారు.

కార్యాలయాల చుట్టూ తిరిగే రోజులు పోవాలి


కురబలకోట రెవెన్యూ కార్యాలయంలో సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి


పెద్దతిప్పసముద్రం పీహెచ్‌సీలో సబ్ కలెక్టర్

- పెండింగ్ పనులను పూర్తి చేయాలి
- పనితీరు మెరుగుపరచుకోవాలి
- మదనపల్లె సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి

కురబలకోట: ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరుగుతూ పనుల కోసం పడిగాపులు కాసే రోజులు పోవాలని మదనపల్లె సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి సూచించారు. బుధవారం ఆమె కురబలకోట రెవెన్యూ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయం అంతటా కలియ తిరిగారు. అనంతరం రెవెన్యూ అధికారులు, వీఆర్వోలతో సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ విధి నిర్వహణలో అలక్ష్యం ఉండరాదన్నారు. నిర్ణీత గడువులోగా లక్ష్యాలను పూర్తి గావించాలన్నారు. విమర్శలకు ఆస్కారం ఇవ్వరాదన్నారు. సాధ్యమైనంత వరకు ఎప్పటి పనులను అప్పుడే పూర్తి చేయడంపై శ్రద్ధ వహించాలన్నారు. వివిధ సమస్యలపై వచ్చే అర్జీలు, భూముల మ్యుటేషన్లు, భూ సమస్యలు, పీజీఆర్ఎస్, రీసర్వే, ఇంటి పట్టాలు, కొత్త రేషన్ కార్డులకై ఆన్‌లైన్ చేయడంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రజలు ఆఫీసుల చుట్టూ తిరగడం, ఫైళ్లు పేరుకుపోవడం జరగకూడదన్నారు. ప్రతి అభ్యర్థన గడువులోగా పరిష్కరింపబడాలన్నారు. తిప్పించుకోకుండా సకాలంలో పనులు చేయాలన్నారు. హాస్టళ్లు, ప్రభుత్వ ఆసుపత్రులు, విద్యాలయాలు తదితర వాటిని ఆకస్మికంగా తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా వివిధ శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. తహసీల్దారు కె. ధనుంజయులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శేషాద్రిరావు, మండల సర్వేయర్ భువనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

పెద్దతిప్పసముద్రం: మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం, పీహెచ్‌సీ, మోడల్ స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలో నెలకొన్న భూ సమస్యలు, రీసర్వే గ్రామాలపై తహసీల్దార్ శ్రీరాములును అడిగి తెలుసుకున్నారు. పీహెచ్‌సీలో ల్యాబ్ పరిశీలించి రోజువారి ఓపీ, సిబ్బంది పని తీరుపై రోగులతో అభిప్రాయాలను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. మోడల్ స్కూల్‌లో విద్యా బోధనా విధానం, రోజు వారి మెనూ, హాస్టల్‌లో సౌకర్యాలపై విద్యార్థులతో మమేకమై ఆరా తీశారు. వంద శాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలని సిబ్బందికి సూచించారు.

ప్రజా సమస్యలకు ప్రాధాన్యత

బి.కొత్తకోట : ప్రజా సమస్యలకు ప్రాధాన్యత ఇవ్వాలని మదనపల్లె సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఆమె ప్రజలకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు. మండలంలో పెండింగ్ లో సమస్యలను పరిష్కరించి ఆన్లైన్ నమోదు చేయాలని అధికారులకు ఆదేశించారు. రీసర్వే ప్రక్రియలో సమస్యలకు తావు లేకుండా పారదర్శకంగా నిర్వహించి త్వతరగతిన పూర్తిచేయాలని కోరారు. అనంతరం కార్యాలయంలో వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల వద్ద నుండి అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ బావాజాన్, డిప్యూటీ తాహసిల్దార్ బాలాజీ, సర్వేయర్ ముబారక్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

స్టూడెంట్ చాప్టర్ విద్యార్థుల భవితకు పునాది

కురబలకోట: పోటీ ప్రపంచంలో ముందుకు సాగాలంటే చదువు సంధ్యలతో పాటు వివిధ నైపుణ్యాలు అవసరమని ఇందుకు స్టూడెంట్ చాప్టర్ విద్యార్థుల భవితకు బలమైన పునాది వేయగలదని రాష్ట్ర ఐఎస్‌టీఈ సెక్రటరీ ప్రొఫెసర్ ఈశ్వర్ రెడ్డి అన్నారు. అంగళ్లు మిట్స్ యూనివర్సిటీలో బుధవారం కొత్తగా స్టూడెంట్ చాప్టర్‌ను ప్రారంభించారు. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ నూతన యూనివర్సిటీలో స్టూడెంట్ చాప్టర్ సరికొత్త చరిత్రయని అన్నారు. స్టూడెంట్ చాప్టర్లు అనేవి విద్యార్థుల్లో నెట్ వర్కింగ్, నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయన్నారు. ఇది సరికొత్త ప్రయాణమన్నారు. కొత్త రెక్కలు వచ్చినట్లేనన్నారు. వినూత్న ఆలోచనలను ప్రోత్సహించే దిశగా ఈ చాప్టర్ ప్రారంభమైందన్నారు. సెమినార్లు, వర్క్‌షాపులు, శిక్షణ తరగతులతో వివిధ రంగాలపై అవగాహన ఏర్పడుతుందన్నారు. నాయకత్వ పటిమ పెంపొందుతుందన్నారు. పరిశ్రమ, పరిశోధన రంగాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. నైపుణ్యాలు, విజ్ఞానం భవిష్యత్ విజయానికి మూలమన్నారు.


జ్యోతి వెలిగిస్తున్న అతిథులు

సేంద్రియ ఎరువులపై ఆసక్తి చూపాలి

జిల్లా వ్యవసాయాధికారి శివనారాయణ


రైతులకు సూచనలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి శివనారాయణ

పీలేరు : రైతులు సేంద్రియ ఎరువులపై ఆసక్తి చూపాలని జిల్లా వ్యవసాయాధికారి శివనారాయణ అన్నారు. బుధవారం మండలంలోని మేళ్లచెరువు, తలపుల రైతు సేవా కేంద్రాలను సందర్శించారు. అనంతరం క్షేత్రస్థాయిలో పొలంపిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయనిక ఎరువులను తగ్గించి సేంద్రియ ఎరువులు వాడడం ద్వారా సాగు ఖర్చు తగ్గడంలో నాణ్యమైన పంట చేతికొస్తుందని తెలిపారు. రైతులు డ్రోన్ల టెక్నాలజీ ఉపయోగించుకుని కూలీల ఖర్చు కొరత తగ్గించుకోవచ్చునని చెప్పారు. రైతులు భూసార పరీక్షల ద్వారా సరైన మోతాదులో ఎరువులను వాడాలన్నారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ లబ్ధి పొందే రైతులు ఏవైనా సమస్యలుంటే పరిష్కరించుకోవాలని తెలిపారు. అనంతరం అన్నమయ్య రైతు సహకారం సంఘంలో ఎరువుల నిల్వలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఏడీఏ వై.వి. రమణరావు, ఏవో రమాదేవి, అధికారులు నవ్వంత్, జ్యోత్స్న, బిందు, వెంకటరమణనాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత



మాట్లాడుతున్న సర్పంచ్ డాక్టర్ హబీబ్‌బాషా

పీలేరురూరల్ : పీలేరు గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు సర్పంచ్ డాక్టర్ హబీబ్‌బాషా అన్నారు. బుధవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో వైద్య సిబ్బందికి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. పట్టణంలోని అన్ని వీధుల్లో పర్యటించి జ్వరాలను గుర్తించి ఆ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో లతీఫ్‌ఖాన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నౌషాద్, వార్డుమెంబర్లు నాగరాజనాయక్, సాంబశివారెడ్డి, అబీద్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మిద్దాం


ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

మదనపల్లె సిటీ : ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్.ఎస్.రామలింగారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్.పి. రాయుడు అన్నారు. మదనపల్లెకు సమీపంలోని చంద్రమాకులపల్లెలో బుధవారం ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ ఫ్రీ క్యాంపెయిన్ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రతి ఇంటికీ వెళ్లి ప్లాస్టిక్ వాడకాన్ని మానుకోవాలని అవగాహన కల్పించారు. ప్లాస్టిక్‌కు నో– పర్యావరణానికి ఎస్, శుభ్ర గ్రామం – ఆరోగ్య భవిష్యత్తు వంటి నినాదాలతో ప్రజల్లో చైతన్యం పెంచారు. గ్రామంలో ప్లాస్టిక్ వ్యర్థాలను శుభ్రం చేశారు. అనంతరం గ్రామ ప్రజలు, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు కలిసి ప్లాస్టిక్ రహిత జీవనవిధానాన్ని అనుసరిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ప్లాస్టిక్ వాడకంతో కలిగే హానిని వివరిస్తూ, పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను ఉపయోగించాల్సిందిగా సూచించారు. గ్రామ పెద్దలు, ప్రజలు గ్రామాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు సహకరిస్తామన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు దర్శన్, విద్యార్థులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు వెంటనే పూర్తి చేయండి

– మండల ప్రత్యేక అధికారి సతీష్ బాబు


ఇంటి నిర్మాణాలను పరిశీలిస్తున్న మండల ప్రత్యేక అధికారి సతీష్ బాబు

నిమ్మనపల్లె : మండలంలోని పక్కా గృహాలు మంజూరైన లబ్ధిదారులు వెంటనే ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి సతీష్ బాబు అన్నారు. బుధవారం మండలంలోని నిమ్మనపల్లె దండువారిపల్లె హౌసింగ్ లేఅవుట్, బండ్లపై లేఅవుట్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండలంలో 2078 పక్కా గృహాలు మంజూరు కాగా 1682 పూర్తయ్యాయని,383 నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణాలు పూర్తి చేసేలా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయికి వెళ్లి లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. ఎంపీడీఓ రమేష్ బాబు,పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో కమిటీల నియామకం


జల్లా రాజగోపాల్‌రెడ్డికి నియామక పత్రం అందజేస్తున్న మాజీఎమ్మెల్యే చింతల

కలకడ : వైఎస్సార్ సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన కార్యకర్తలు, అభిమానులకు పార్టీ కమిటీలో నియామకాలు చేపట్టారు. ఈ మేరకు పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి నియామకపత్రాలు అందించి అభినందించారు. రాష్ట్ర పంచాయతీ రాజ్‌విభాగం కార్యదర్శిగా కోన సర్పంచ్ జల్లా రాజగోపాల్‌రెడ్డి, కలికిరి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బరకం రవికుమార్‌రెడ్డిలను నియమించారు.

జిల్లా విభాగం కమిటీలో..

జిల్లా కార్యదర్శిగా మాజీ సర్పంచ్ ఎనుగొండ కుమార్‌నాయుడు, బివిరెడ్డి, తరిగొండ షావత్‌అల్లీఖాన్, జెన్నే మోహన్‌రాజ్‌నాయుడు, డాక్టర్ బుక్కే సురేష్‌నాయక్, ఆరుమడక ప్రకాష్‌రెడ్డి, ఊటుపల్లి ఆదిత్యారాం, రెడ్డివారి బసిరెడ్డి, లింగాల జశ్వంత్‌రెడ్డి, పేరం ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, షేక్ నూర్‌అహమ్మద్, లింగాల నాగమోహన్‌రెడ్డి షేక్ కరీముల్లా, చింతకుంట హరినాథరెడ్డి, చెంచు సురేంద్రరెడ్డి, పోర్తి అంజన్‌కుమార్, ఎనుగొండ యుగంధర్‌నాయుడు, ఇర్రి సిద్ధమనాయుడు, చెంచు శివకుమార్‌రెడ్డి, యర్రగొండ శశిధర్‌రెడ్డిలను నియమించారు.

పీలేరు నియోజకవర్గం కమిటీ సభ్యులుగా..

షేక్.మస్తాన్‌అహమ్మద్, కొమ్మేపల్లి శ్రీనివాసులు రెడ్డి, ఎనుగొండ లక్ష్మన్న, గొంద్రాళ్ళ.వెంకటకిషోర్ శెట్టి నియమితులయ్యారు.

మండల కార్యవర్గం..

ఆరుమడక కమలాకర్‌రెడ్డి, హరినాథనాయుడు, మల్లూరి షేక్ అక్రంబాష, పోతు కుమార్‌రెడ్డి, ప్రదీప్‌కుమార్‌రెడ్డి, గుదిటి వెంకటేశ్వర, పల్లా చిన్నరెడ్డెప్ప, బాలాజినాయక్, దగ్గుపాటి జగదీష్, బాబురెడ్డి, శివారెడ్డి, వెంకట్రమణ, జాఫర్‌వల్లీ, యం.పి.బాషఖాన్, మురళి, వర్దంశెట్టి గుర్రప్ప, రెడ్డెప్పనాయుడు, భాస్కర్, వెంకట్రమణ, బహదూర్, వెంకట్రమణ, సింగర ఉదయ్‌భాస్కర్, ఓబులేశు, వెంకట్రమణరెడ్డి, మహమ్మద్, రవికుమార్, మస్తాన్‌రెడ్డి, షాధిక్‌అల్లీ, చాన్‌బాష, సుబ్రమణ్యం, జమ్రూద్, ముక్తియార్, శేసాద్రి, రెడ్డిశేఖర్, రెడ్డెప్పనాయుడు, శంకర్‌నాయుడు, మోహిద్దీన్, అత్తార్‌న్యామత్, షేక్ సయ్యద్‌సాహెబ్‌వల్లి, జల్లా రంగారెడ్డి, జమాల్‌బాష, నన్నేసాహెబ్(మున్నా), దామోధర్‌రెడ్డి, తుదిటి సరళను నియమించారు.

మండల రైతువిభాగం

బరకం వెంకటప్రసాద్‌రెడ్డి, సి.వాసుదేవరెడ్డి, వై.రెడ్డెప్పనాయుడు, రెడ్డిశేఖర్‌యాదవ్, పాలకుంట రామాంజులు, కొమ్మ నటరాజ్, రామక్రిష్ణనాయక్, వరుగు సద్దాం, షేక్ కాలేష, దండుసలీం, షేక్ సద్దాంస్సేన్, ఖాదర్‌బాష, రాంగోపాల్‌నాయుడు, అనిల్‌కుమార్, దండు జిలానీబాష, ఆరీఫుల్లా, వట్టం మధుసూదన్‌రెడ్డి, పాలగిరి మహమ్మద్‌రఫీ, గుండ్లపల్లె శ్రీనివాసులు, పురుం వేణుగోపాల్, రేవూరి వెంకట్రమణ, బొప్పసముద్రం లక్ష్మన్న, పేరం ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, తరుగు రేఖానందరెడ్డి, బాలినేని వెంకటేశ్వరనాయుడు, బత్తిని యల్లయ్య, జి.శ్రీనివాసులురెడ్డి, కె.పురుషోత్తం రెడ్డి నియమితులయ్యారు.

పంచాయతీల వారి అధ్యక్షులుగా..

నవాబుపేట-బిక్క నాగరాజయాదవ్, దేవులపల్లె-పి.యోగాంజన్‌కుమార్, కె.బాటవారిపల్లె-పప్పులేటి హరినాథ్, గంగాపురం-శివాల రామచంద్ర, కదిరాయచెర్వు-పుత్తంబాకం సుధాకర్‌నాయుడు, ముడియంవారిపల్లె-గట్టు నరసింహులు, రాతిగుంటపల్లె-పాత్తూరి వెంకటేశ్వరరావు, నడిమిచెర్ల-లింగాల రెడ్డిశేఖర్‌రెడ్డి, కె.దొడ్డిపల్లె సిరిగిరి సుష్పలత, కలకడ-షేక్ సద్దాంస్సేన్, దిగువతాండ-మూడె రెడ్డిశ్రీనాథ్‌నాయక్, ఎనుగొండపాళ్యెం-ఎనుగొండ రాజేంద్ర, కోన-మడక రామ్మోహన్, బాలయ్యగారిపల్లె-రెడ్డివారి వెంకట్రమణరెడ్డి, గుడిబండ-బడకూరి గురునాథ, ఎర్రకోటపల్లె-బొమ్మక విష్ణువర్ధన్‌రెడ్డిలను నియమించి నియామకపత్రం అందించి అభినందించారు.

జిల్లా కమిటీలో తంబళ్లపల్లెకు ప్రాధాన్యత

బి.కొత్తకోట : సీపీఐ జిల్లా నూతన కమిటీలో తంబళ్లపల్లె నియోజకవర్గానికి ప్రాధాన్యత దక్కిందని నియోజకవర్గ కార్యదర్శి మనోహర్ రెడ్డి బుధవారం తెలిపారు. జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎస్.మనోహర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా జి. రఘునాథ్, ఎం.అష్రఫ్ అల్లీ, కె.అంజనప్ప, ఎస్.నిజాముద్దీన్‌లను ఎన్నుకున్నారన్నారు.

దోమల నివారణే లక్ష్యం


కొత్తపల్లె చెరువులో చేపపిల్లలు వదులుతున్న ఆరోగ్యసిబ్బంది

పీలేరురూరల్ : దోమల నివారణే లక్ష్యంగా గంబూషియా చేపపిల్లలను చెరువుల్లో వదిలినట్లు రేగళ్ల పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ రాధామాధవి అన్నారు. బుధవారం మండలంలోని అగ్రహారం, దొడ్డిపల్లె, తుమ్మలవారిపల్లె, కాకులారంపల్లె చెరువుల్లో గంబూషియా చేపపిల్లలు వదిలారు. ఈ సందర్భంగా దోమల లార్వాను గంబూషియా చేపలు భక్షించడం ద్వారా దోమల వృద్ధి తగ్గుతుందని తెలిపారు. కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి విద్యాసాగర్, మత్స్యశాఖ అధికారి మోహన్‌కృష్ణ, సిబ్బంది మనోహర్, శివప్రసాద్, లావణ్య, రమాదేవి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం


విద్యార్థులతో మాట్లాడుతున్న సీఐ అనీల్ కుమార్

కలికిరి: సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని కలికిరి సీఐ అనీల్ కుమార్ అన్నారు. కలికిరిలోని శ్రీనివాసా కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, ర్యాగింగ్ నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు రోజు రోజుకు కొత్త పుంతలతో నేరాలకు పాల్పడుతున్నారన్నారు. దీంతో సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండి తల్లిదండ్రులకు కూడా తెలియచేయాలన్నారు. యువత ప్రధానంగా మత్తు పదార్థాల వినియోగానికి దూరంగా ఉండాలని, మత్తుతో జీవితాలు అంధకారమవుతాయని తెలిపారు. అలాగే తోటి విద్యార్థుల పట్ల మర్యాదగా మసలుకోవాలని, ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, పీసీలు పాల్గొన్నారు.

లోక్ అదాలత్ విజయవంతం చేయాలి


న్యాయవాదులు, పోలీసు అధికారులతో మాట్లాడుతున్న జడ్జి గురు అరవింద్

కలికిరి(వాల్మీకిపురం): సెప్టెంబరులో నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో ఎక్కువ కేసులు పరిష్కారమయ్యే విధంగా కృషి చేయాలని వాల్మీకిపురం జూనియర్ సివిల్ కోర్టు జడ్జి గురు అరవింద్ అన్నారు. బుధవారం కోర్టులో కోర్టు పరిధిలోని న్యాయవాదులు, పోలీసు అధికారులతో లోక్ అదాలత్ విజయవంతంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లడుతూ లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారంపై కక్షిదారులకు అవగాహన కల్పించి రాజీ కుదిరేలా చూడాలన్నారు. కలికిరి, కలకడ సీఐలు అనీల్‌కుమార్, లక్ష్మన్న, వాల్మీకిపురం, గుర్రంకొండ ఎస్ఐలు చంద్రశేఖర్, రఘురాం, బార్ అసోషియేషన్ అధ్యక్షుడు మోడెం రవిప్రకాష్, కార్యదర్శి ఆర్వీ ప్రసాద్, న్యాయవాదులు ద్వారకనాథ రెడ్డి, రమణారెడ్డి, ఆనందకుమార్ రెడ్డి, పీసీలు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

నూతన వధూవరులకు ఆశీర్వాదం


నూతన వధూవరులతో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

పీలేరు రూరల్: చిత్తూరు జిల్లా సదుం మండలం చెరుకువారిపల్లెకు చెందిన బొమ్మిరెడ్డి కుమారుడు భువనేశ్వర్‌రెడ్డి, కలకడ మండలంకు చెందిన కొండారెడ్డి కుమార్తె అఖిలల వివాహం స్థానిక మాంగళ్య కల్యాణమండంలో జరిగింది. అలాగే కలికిరి మండలం పలవలికి చెందిన శ్రీనివాసులురెడ్డి కుమార్తె పూజితరెడ్డికి, సోమల మండలం కందూరుకు చెందిన లోకేశ్వర్‌రెడ్డి కుమారుడు భార్గవ్‌రెడ్డితో స్థానిక ఎస్ కన్వెన్షన్ హాల్ నందు వివాహం జరిగింది. ఈ రెండు వివాహాలకు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

మాజీ ఎమ్మెల్యే ఆశీర్వాదం

కలికిరి: మండలంలోని గూండ్లూరు గ్రామం కొర్నమిట్టపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు కె.రవీంద్ర కుమార్తె కళ్యాణి వివాహ కార్యక్రమం సందర్భంగా బుధవారం వారి స్వగృహానికి వెళ్లిన మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఆమెను ఆశీర్వదించారు. వాల్మీకిపురం మండల పరిధిలోని ప్యారంపల్లికి చెందిన సురేంద్రరెడ్డి కుమార్తె వసుంధర వివాహం సందర్భంగా వారి స్వగృహానికి వెళ్లి ఆశీర్వదించారు. అలాగే ఇదే గ్రామానికి చెందిన పసల వెంకట్రమణారెడ్డి కుమారుడు నవీన్ రెడ్డి వివాహం సందర్భంగా వారి ఇంటికి వెళ్లి ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియచేశారు.

పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి


వైద్యసేవలందిస్తున్న డాక్టర్ శ్రీగిరీష

పీలేరు : వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని తలపుల పీహెచ్‌సీ వైద్యాధికారిని డాక్టర్ శ్రీ గిరీష అన్నారు. బుధవారం తలపుల పీహెచ్‌సీ పరిధిలో గూడరేవుపల్లెలో ఫ్యామిలీ ఫిజిసియన్ కార్యక్రమం నిర్వహించారు. ప్రతికూల వాతావరణ మార్పుల వల్ల పిల్లల్లో జ్వరం, దగ్గు, గొంతునొప్పి, విరేచనాలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. పిల్లలకు తల్లిపాలు, కాచి చల్లార్చిన నీరు, తాజా పౌష్టికాహారం ఇవ్వాలన్నారు. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు వ్యాధి నిరోధక టీకాలు, విటమిన్ ఎ ద్రావణం ఇప్పించాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం ప్రమీల, కృష్ణమ్మ, సీహెచ్‌వో లావణ్య తదితరులు పాల్గొన్నారు.